




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 17 అక్టోబర్ 2025


# ఐకేపీలో అవకతవకలు

సీసీ,సీఏ లను నిలదీసిన గ్రామ రైతులు..

ప్రతి సీజన్ లెక్కలు చెప్పాలని రైతుల డిమాండ్..

పంట సీజన్ లెక్కలు చెప్పని యెడల డ్వాక్రా గ్రూపుల మహిళలతో కలెక్టరేట్ ముట్టడి చేస్తాం.

ఐకెపిలో అవకతవకలకు ప్రధాన కారకులు వీవోలు,సీఏ,సీసీలే.!

గ్రామస్తులు, రైతులు, డ్వాక్రా సంఘం సభ్యుల ఆరోపణలు..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

గత పది సంవత్సరాలుగా రాజక్క పేట ఐకేపీ సెంటర్లో అవకతవకలు జరుగుతున్నాయని దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట గ్రామ రైతులు డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు ఆరోపించారు. ఐకెపిలో అవకతవకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గురువారం గ్రామంలోని రైతులు డ్వాక్రా గ్రూప్ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామ సీసీ,సీఏ,వీవోలను నిలదీశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ...2014 నుంచి రాజక్కపేట గ్రామంలో ఐకేపీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలుగా గ్రామ డ్వాక్రా మహిళా సమాఖ్య సంఘం ద్వారా గ్రామంలోని రైతులంతా ఐకేపీ సెంటర్లో వరి ధాన్యాన్ని విక్రయించడం జరుగుతుందన్నారు. ఐ కె పి సెంటర్ నిర్వహించిన

మిగతా 2 లో..

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని పోడ్చన్ పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి



మిగతా 2 లో..

# కంతా...మేమంతా మీవెంటే



బిఆర్ఎస్ లో తిరుగులేని నేతగా ఎదుగుతున్న తిరుపతి రెడ్డి

తిరుపతి రెడ్డి వ్యూహానికి పద్మ బేజార్

మాజీ ఎమ్మెల్యే పద్మ తో ఉన్నవాళ్లంతా అంటి ముట్టనట్టుగానే

సమయం చూసి వస్తామని లీడర్ల పరోక్ష భరోసా

ఆమె వ్యవహార శైలియే కొంపముంచుతోంది

గులాబీ శిబిరంలో ఆసక్తికర చర్చ



2 లో..

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా అందరూ మిల్లర్లు ,అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా సివిల్ సప్లై, డిఆర్డిఓ అధికారులందరితో జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఖరీఫ్ సీజన్ లో వరిధాన్యం

మిగతా 2 లో..

# పౌష్టికాహారం ఆరోగ్యానికి ఆధారం... భవిష్యత్తుకు బలం

గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి పోష్టికారమే మూల మంత్రం...

బాలింతలకు పౌష్టికాహారం తల్లి బిడ్డల ఆరోగ్య రహస్యం...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలో ని మున్నూరు కాపు సంఘం భవనంలో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషక ఆహార మహెూ త్సవాలు..సామూహిక శ్రీమం తాలు అక్షరాభ్యాసాల కార్య క్రమాలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ ప్రవీణులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు..అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్స్

మిగతా 2 లో..



# ఐకేపీలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి..)

అప్పటినుంచి వెలుగు సీఏ ను లెక్కలు అడుగగా సీఏ నిర్లక్ష్యంగా వహిస్తున్నారని. సోమవారం నాడు గ్రామ రైతులు, డ్వాక్రా సంఘం సభ్యులు కలిసి ప్రజావాణి లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. డీ.అర్.డీ.ఏ కార్యాలయం అలాగే సమాచారం హక్కు చట్టం ద్వారా పూర్తి కోరడం జరిగిందన్నారు.గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ పెద్దల సమక్షంలో, డ్వాక్రా గ్రూపు సీసీ,సీఏ, వీవోలను ఐకెపి సెంటర్ మొదలైనప్పటి నుంచి లెక్కలు చెప్పాలని వారిని నిలదీశారు. పంట సీజన్ లెక్కలు చెప్పని యెడల గ్రామంలోని 40 డ్వాక్రా గ్రూపు సంఘాల గ్రూప్ సభ్యులతో పాటు రైతులం కలిసి కలెక్టరేట్ను ముట్టడించడం జరుగుతుందన్నారు.

**రికార్డులను పరిశీలించి గ్రామ రైతులకు లెక్కలు వివరిస్తాం...**

**డిపిఎమ్ ప్రకాశ్ రెడ్డి.**

2014 నుంచి రాజక్క పేట గ్రామంలో ఐకెపి కొనుగోలు సెంటర్ ప్రారంభమైనప్పటి నుంచి అవకతవకలు జరుగుతున్నాయని జిల్లా అధికారులకు సమాచారం రావడంతో గురువారం రోజు రాజక్క పేట గ్రామానికి రావడం జరిగిందని గ్రామ రైతులు ఏర్పాటు సమావేశంలో ఐకేపీ లో జరిగిన అవకతవకలపై సిబ్బంది చేస్తున్న పనితీరుపై ఈ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని సమస్యను పరిష్కరించేందుకు ప్రతీది క్షుణ్ణంగా పరిశీలించి డ్వాక్రా మహిళా సంఘ సంక్షేమానికి ఎంత కమిషన్ వచ్చింది, ఐకెపి సెంటర్ కు ఎన్ని నిధులు ఖర్చు చేశారు. ఏమైనా నిధులు అవకతావకలు జరిగితే సీఏ,వివోల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలోని డ్వాక్రా గ్రూపు సంఘాల సభ్యుల మేరకు పాత వివో లను తొలగించి కొత్తగా వివో లన మహిళ గ్రూపు సంఘాల సభ్యుల సమక్షంలో కొత్త వివో లను ఎన్నుకున్నారని తెలిపారు. అలాగే డ్వాక్రా గ్రూప్ సభ్యులంతా ఇప్పటివరకు ఉన్న సీఏను తొలగించి కొత్త సీఏ ను ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే డ్వాక్య గ్రూప్ సభ్యుల కోరిక మేరకు సీఏ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజక్క పేట గ్రామ రైతులకు డ్వాక్రా గ్రూప్ సంఘాల సభ్యుల మహిళలకు ఐకెపి సెంట్రల్ లో కానీ, గ్రూప్ లలో గాని యున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



# కంఠా..మేమంతా మీవెంటే

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బిఆర్ఎస్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి తెలంగాణ తొలి ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్ గా పనిచేసిన పద్మా దేవేందర్ రెడ్డి కి ఓ నేత కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఏరికోరి పార్టీలో చేర్చుకున్న కంఠారెడ్డి తిరుపతి రెడ్డి కి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలను అప్పట్లోనే అప్పగించింది. అయన వేస్తున్న వ్యూహాలకు పద్మా బేజార్ అవుతుందనే చర్చ మెదక్ నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. నియోజకవర్గ బిఆర్ఎస్ క్యాడరంతా కంఠారెడ్డి తిరుపతి రెడ్డికే జై కొడుతున్నారు. పద్మ వెంట ఉన్న క్యాడర్ సైతం పరోక్షంగా తిరుపతి రెడ్డి తో టచ్ లో ఉన్నారు. దింతో పద్మా దేవేందర్ రెడ్డి పొలిటికల్ చాప్టర్ క్లోజ్ అయ్యే గడ్డు పరిస్థితులు వచ్చాయని గులాబీ శిబిరంలోనే గుసగుసలాడుకుంటున్నారు.బిఆర్ఎస్ పార్టీ లో చేరిన అతితక్కువ సమయంలోనే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి తిరుగులేని నేతగా ఎదుగుతున్నారు. నియోజకవర్గంలోని పార్టీ లీడర్లకు, క్యాడర్ కు ఏ కష్టమొచ్చినా తానున్నానంటూ భరోసా కపిస్తున్నారు. తన కున్న స్వచ్ఛంద సంస్థ ద్వారా నియోజకవర్గ ప్రజలకు సైతం తోచినవిదంగా సహాయం చేస్తున్నారు. పార్టీ అధినేత కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావ్ ఆశీస్సులు సైతం తిరుపతి రెడ్డి వైపే ఉన్నాయి. తిరుపతి రెడ్డి బర్త్ డే లో కేటీఆర్ పాల్గొనటమే ఇందుకు నిదర్శనం.తిరుపతి రెడ్డి నియోజకవర్గ నేతలకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారనేది బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇంటర్నల్ గా తెప్పించుకుంటున్న రిపోర్ట్ లో కనిపిస్తుంది. పద్మ మెడలువంచే డిటైనా లీడర్ తమకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని గులాబీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కష్ట సుఖాలకు మా వెంటఉన్నోళ్ల వెంటే తాము ఉంటామని బిఆర్ఎస్ కేడర్ తేల్చి చెప్తున్నారు.

మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి డిప్యూటీ స్పీకర్ గా పనిచేసిన పద్మా దేవేందర్ రెడ్డి తమను ఎన్నడూ పట్టించుకోలేదని బిఆర్ఎస్ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. తిరుపతి రెడ్డి స్పీడ్ కు తట్టుకోలేక పవర్ లో ఉండగా గుర్తుకు రాని తమకు పద్మా దేవేందర్ రెడ్డి ఫోన్ లు చేస్తుందని సొంత పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు.ఆరోగ్య సమస్యలు వచ్చి హాస్పిటల్ లో ఉంటే కూడా ఫోన్ కూడా ఎత్తలేదని,ఉద్యమ సమయం లో పద్మ వెంట ఉండి అడుగులో అడుగేసి పని చేసిన లీడర్లు ఆమె వ్యవహార శైలి తో తీవ్ర మనోవేదనకు గురై చనిపోయిన సందర్భాలు ఉన్నాయని గులాబీ నేతలే చెబుతున్నారు. తమను గౌప్యంగా ఉంచాలని, అవసరమైనప్పుడు బహిరంగంగానే చెబుతామని క్యాడర్ అంటున్నారు. అధికారంలో ఉండగా పద్మా దేవేందర్ రెడ్డి కొందరికే ప్రాధాన్యమిచ్చిందని, కష్ట పడ్డ వారిని వదిలేసి భజన పరులకు అందలం ఎక్కించిందని సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్నారు.పద్మ మెదక్ నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడు వచ్చే క్యాడర్ సైతం అంటిముట్టనట్టు గానే ఉంటున్నారు.సమయం వచ్చినప్పుడు మీకే జై కొడుతామంటూ కొందరు లీడర్లు పరోక్షంగా భరోసా కల్పిస్తున్నారు. బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి వేస్తున్న పొలిటికల్ ఎత్తుగడలకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బేజారవుతున్నట్లు తెలుస్తోంది. మెదక్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో పద్మ వెంట నడిచిన వాళ్లంతా ఒక్కొక్కరుగా తిరుపతిరెడ్డి శిబిరంలోకి చేరిపోతున్నారు. తిరుపతి రెడ్డి లీడర్లందరి సమన్వయం చేసుకుంటూ క్యాడర్ ను కలుపుకుపోతున్నారు తిరుపతి రెడ్డి నియోజకవర్గం లో పర్యటిస్తే భారీగా లీడర్లు, కార్యకర్తలు తరలివస్తున్నారు. కానీ పద్మ పర్యటిస్తే మాత్రం ఆమె భజనపరులే ఉంటున్నారు తప్ప పార్టీ కోసం కష్టపడ్డవారు పద్మ వ్యవహార శైలి నచ్చక తిరుపతిరెడ్డి శిబిరంలోకి వెళ్లిపోయారు. కొందరు పద్మ దేవేందర్ రెడ్డి వెంట ఉంటున్న ద్వితీయ శ్రేణి నేతలు సైతం అవసరమైనప్పుడు మీ వెంటే ఉంటామంటూ తిరుపతి రెడ్డికి టచ్ లో ఉంటూ పరోక్షంగా భరోసా కల్పిస్తున్నారు. దీంతో తిరుపతిరెడ్డి మెదక్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదుగుతున్నాడు.

బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆశీస్సులు... నియోజకవర్గ బిఆర్ఎస్ లీడర్ల క్యాడర్ బలంతో ముందుకు సాగడం తప్ప వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తిరుపతి రెడ్డి తేల్చి చెప్తున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అధినేత కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుల ఆశీర్వాదం ఆశీస్సులతో తాము ఎమ్మెల్యే కావడం ఖాయమనే ధీమాను క్యాడర్ ముందు వ్యక్తపరుస్తున్నాడు. దీంతో తిరుపతిరెడ్డి పై క్యాడర్ మరింత నమ్మకం పెరిగింది. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలనే సంకల్పంతోనే తిరుపతి రెడ్డి తనపని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అధిష్టానం ఆదేశించిన పనులను సైతం శిరసావహిస్తు నెరవేరుస్తున్నాడు.బిఆర్ఎస్ చేపట్టిన బాకీ కార్డు ఉద్యమాన్ని ఇంటింటికి తీసుకెళ్తూ సఫలీకృతుడయ్యారు. మున్ముందు పార్టీలో తిరుపతి రెడ్డి మరింత దూకుడు గా వెళ్లే పరిస్థితులు నియోజకవర్గం లో కనిపిస్తున్నాయి.



# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి

(మొదటి పేజీ తరువాయి..)

పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని... ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని...కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు .కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టికాహారం ఆరోగ్యానికి ఆధారం... భవిష్యత్తుకు బలం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రదర్శనను వారు తిలకించారు. 250 మంది గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు 50 మంది చిన్నారులకు అన్నప్రసన 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు..అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్యవంతమైన తరం కోసం పోష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలని ఆయన అన్నారు. సమతుల్య ఆహారం శరీరానికి శక్తి మనసుకు శాంతి ప్రశాంతిని ఇస్తుందని ఆయన తెలిపారు. పిల్లల పౌష్టికాహారం బలమైన భారత్ నిర్మాణానికి పునాది అని తెలిపారు.

కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ... ఆరోగ్యం కోసం బలమైన మూలం పౌష్టికాహారం తగినంత తీసుకోవడం వల్ల శారీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని అన్నారు. సమతుల్య ఆహారం జీవనశైలి మెరుగుదలకు జీవిత కాలాన్ని పొడిగించడానికి సహాయపడుతుంది.

మానసిక స్థిరత్వం ఆహారంలో విటమిన్లు ఖనిజాలు సరిపడగా ఉండటం మనసుకు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుంది.

గర్భిణీ స్త్రీలు చిన్నారులు సమతుల్య ఆహారం తీసుకోవడం ఆరోగ్య అభివృద్ధికి కీలకము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మోతి, ఐసిడిఎస్ జిల్లా అధికారి లలిత కుమారి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కార్పొరేటర్ పుష్ప నాగేష్, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, సిడిపిఓ జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

కొనుగోలు ప్రక్రియ సివిల్ సప్లై శాఖ అందించిన మార్గదర్శకాల ప్రకారం కొనుగోలు చేయాలని అధికారులను, మిల్లర్ ప్రతినిధులకు తెలిపారు. ఈ సీజన్ లో 6లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని అన్నారు.జిల్లాలో 439 వరి ధాన్యం సెంటర్ లలో ఇప్పటి వరకు 239 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం రాగానే గన్ని లలో నింపి లోడ్ చేసి మిల్లులకు పంపిస్తామని అన్నారు. మిల్లులో కూడా తేమ శాతం తనికి చేయాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలను కేటాయించడం కోసం మిల్లర్ ప్రతినిధులు అగ్రిమెంట్ చేసుకుని బ్యాంక్ గారంటీ తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. వరి ధాన్యం దిగుమతి లో ఆలస్యం చెయ్యవద్దనీ దిగుమతి చేసుకోగానే ఆన్లైన్ లో ఎంట్రీ చెయ్యాలని తెలిపారు. ఫిజికల్ స్టాక్ , రిజిస్టర్ ఎంట్రీ ట్రాలీ కావాలని తెలిపారు. లేబర్ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా ధాన్యం మళ్లించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా సివిల్ సప్లై అధికారులను తెలిపి పరిష్కరించుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిసిఎస్ఓ తనూజ, డిఎం సిఎస్ ప్రవీణ్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, డిటిఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన నాయిని

## - జిల్లాలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా కృషి చేస్తాను

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా, గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితుడనై, కార్యకర్తగా మొదలుకొని రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగాను తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకత్వం ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ వర్గానికి లభించలేదు. ఈసారి పార్టీ అధినాయకత్వం ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని బీసీ వర్గానికి అవకాశం ఇవ్వాలని కోరారు. బీసీ లకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి పెద్ద మద్దతు ఉంటుంది అన్నారు. రాబోయే రోజుల్లో గజ్వేల్ నియోజకవర్గంతో పాటు మొత్తం జిల్లాలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో పార్టీ కార్యకర్తలతో కలసి పనిచేస్తానని పార్టీ అధినాయకత్వం నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే, ఆ విశ్వాసానికి తగిన విధంగా కృషి చేస్తాను అని నాయిని యాదగిరి తెలిపారు. నాయిని యాదగిరి అభ్యర్థిత్వానికి పార్టీ శ్రేణుల్లో మంచి స్పందన కనిపిస్తోంది. బీసీ వర్గానికి పదవి ఇవ్వాలని కోరుతూ అనేక మంది కార్యకర్తలు నాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 42 శాతం రిజర్వేషన్ల కోసం 18న జరుగు రాష్ట్ర బందును జయప్రదం చేయండి

## - బీసీ జేఏసీ పిలుపు - గజ్వేల్ పట్టణంలో సన్నాహక సమావేశం

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గజ్వేల్ ప్రెస్ క్లబ్ నందు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు కోసమై గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 18వ తారీఖున బీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర బందును విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదలి రావాలని అన్నారు. అదే విధంగా మిగతా సమాజం కూడా బందుకు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఆనాడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాలకు కూడా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో భవిష్యత్తు ప్రభుత్వాలు రిజర్వేషన్ ద్వారా వారి అభ్యున్నతికి పాల్పడాలని ఆనాడే చెప్పారు. ఇప్పటికీ బీసీ సమాజం ఇంకా వెనుకబాటుకు వివక్షకు గురి అవుతూనే ఉందని ఆవేదన వెలిబుచ్చడం జరిగింది. ఇప్పటికైనా పార్టీలు చిత్తశుద్ధి తో బీసీలకు సముచిత రిజర్వేషన్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని పిలుపునివ్వడం జరిగింది నోటిమాట ద్వారా కాకుండా ఒక రాజకీయ ఓటు బ్యాంకుగా చూడకుండా కచ్చితంగా బీసీలకు న్యాయం జరిగే విధంగా ఈ ఐక్యవేదిక భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకుంటుందని తెలపడం జరుగుతుంది. బీసీ బిడ్డలారా మనకు భవిష్యత్తు ఉండాలని అనుకుంటే ఇప్పుడే ముందడుగు వేయాల్సి ఉంటుంది. కాబట్టి బందులో మన యొక్క సత్తా ఏందో చూపెట్టి మన హక్కును సాధించే విధంగా ప్రయత్నం చేద్దాం. అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ కు అసెంబ్లీలో తమ సంపూర్ణ మద్దతును తెలియజేసినవి కాబట్టి పార్టీలకతీతంగా ఈ బందును విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కార్ నరసింహారావు, మరికంటి కనకయ్య, ముదిరాజ్ గుంటుకు శీను, ముదిరాజ్ నాగపురి రమేష్ కుమ్మరి, గడియారం స్వామి చారి సందబోయిన ఎల్లం, ముత్యాల విఠలాచారి, నాగపురి బాబు కుమ్మరి, బండ్ల స్వామి మున్నూరుకపు, కుమ్మరి పోచయ్య, సుధాకర్ రజక, కొమ్ము నరేష్ యాదవ్, దండే యాదగిరి పద్మశాలి, కుమ్మరి యాదగిరి, రామ్గారి శ్రీధర్, చిక్కుడు ప్రసాద్ ముదిరాజ్, కానుగుల రమణకర్ తదితరులు పాల్గొన్నారు.




## వార్డుల డీలిమిటేషన్ డ్రాఫ్ట్ విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ 20 వార్డులకు సంబంధించిన డిలిమిటేషన్ డ్రాఫ్ట్ను గురువారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి కార్యాలయ నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంగా ఉన్న జిన్నారం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిందన్నారు. డిలిమిటేషన్లో భాగంగా వార్డుల సరిహద్దులను ఖరారు చేసే ప్రక్రియలో భాగంగా ప్రజల నుంచి అభిప్రాయాలు సూచనలు సలహాలను అధికారికంగా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## సిద్దిపేట నూతన డిపో మేనేజర్ గాభవభూతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



గత ఆరు మాసాల క్రితం సిద్దిపేట డిపోకు బదిలీపై వచ్చిన డిపో మేనేజర్ రఘు సిద్దిపేట డిపో నుండి బదిలీపై హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కి వెళ్లడం జరిగిందని అసిస్టెంట్ మేమేజర్ మహేశ్వరి గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆయన స్థానంలో నూతనంగా సిద్దిపేట డిపో మేనేజర్ గా భవభూతి హకీంపేట డిపో నుండి సిద్దిపేట కు బదిలీ పై రావడం జరిగిందన్నారు.. బదిలీ పై వెళ్తున్న డిపో మేనేజర్ రఘు ను స్థానిక డిపో కార్మికులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పనికినారు.

## విద్యార్థిని మేఘనకు కన్నీటి వీడ్కోలు.....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**



మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని మల్లం మేఘన (12) అంత్యక్రియలు గురువారం కుకునూరుపల్లిలో జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఉపాధ్యాయులు విచ్చేసి నివాళు లర్పించారు. మల్లం ఐలయ్య కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. గజ్వేల్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాఫ్ రెడ్డి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చు మనోధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## కుమార్తె వివాహానికి ఎంపీ గారికి ఆహ్వానించిన మాజీ ఏఎంసీ చేర్మేన్ కేదార్నాథ్ పాటిల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ గారి కుమార్తె నవ్య శ్రీ వివాహము అక్టోబర్ 31న ఉన్నందువలన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ సురేష్ కుమార్ సేట్కర్ గారికి గురువారం నాడు వారి నివాసమైన నారాయణఖేడ్ లో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందచేసి వివాహానికి హాజరు కావాలని కోరారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు



# మద్యం సేవించినా వాహనదారులకు కౌన్సెలింగ్

## - గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గజ్వేల్ పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది వాహనదారులకు గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ కౌన్సెలింగ్ నిర్వహించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ మురళి. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి, వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో గురువారం నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 25 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్ఫింగ్, ఎగుడు దిగుడు నెంబర్ ప్లేట్స్ ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ బదిలీ సహజం..!

- ఆర్టీసీ కార్మికుల పిల్లలకు సన్మానం..
- అనాధ ఆశ్రమ పిల్లలకు టవళ్ల పంపిణీ..
- ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేష్..




**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక బస్ డిపో మేనేజర్ గా బాధ్యతలు నిర్వహించిన బదిలీపై వెళ్తున్న డి ఎం రఘుకు ఎస్సీ ఎస్టీ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోదారి రమేష్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ బదిలీ సహజమని దుబ్బాక లో పనిచేసిన డిపో మేనేజర్ రఘు బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సేవ చేసిన రఘు దుబ్బాక నుండి హైదరాబాద్ కు వెళ్లడం పట్ల ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాలువ కప్పి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా దుబ్బాక బస్ డిపో లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల పిల్లలు ఇటీవల ఎం బి బి ఎస్. సీటు సాధించడం పట్ల ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిపో మేనేజర్ రఘు ఇంచార్జ్ కనక లక్ష్మి చేతుల మీదుగా సన్మానించడం జరిగిందని తెలిపారు. అనాధాశ్రమం లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు టవాళ్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఐ యాన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు ఆస పెద్ద ముత్యం ( కండక్టర్) ఉద్యోగులు చంద్రం శేఖర్ వెంకటయ్య డి సత్తయ్య, మల్లేశం సాయిలు రాజమణి ఎల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




# ఔదార్యం చాటిన వెంకట్రావుపేట ఉపాధ్యాయుడు



తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న శ్రీ ముక్కరమేష్ స్కూల్.అసిస్టెంట్ ఇంగ్లీష్ గారు తమ పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు ఒక్కొకరికి ఒక జత క్రీడా దుస్తులు (స్పోర్ట్స్ డ్రెస్) లను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సుమారు ఇరువైవేల రూపాయల విలువగల క్రీడాదుస్తులను ముఫై తొమ్మిది మంది విద్యార్థులకు శ్రీ ముక్క రమేష్ గారు అందజేయడం జరిగినది.బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరుటకు ప్రోత్సాహకంగా ఉంటుందనే ఆలోచనతో స్పోర్ట్స్ డ్రెస్సులను విద్యార్థులకు అందజేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని రమేష్ గారు అన్నారు. చదువు,క్రీడస్ఫూర్తి,దేశభక్తి, సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని తెలిపారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నయీమా కౌసర్ గారు శ్రీ రమేష్ గారిని అభినందిస్తూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు తమ పాఠశాలలో చేరారని తెలిపారు.శ్రీ రమేష్ గారు హైదరాబాద్ లోని ఒరాకిల్ స్వచంద సంస్థ నుండి నలభై వేల రూపాయలను విరాళంగా సేకరించుటకు చేసినకృషిని కొనియాడారు.అదేవిధంగా గత సంవత్సరం ఐదు వేల రూపాయల విలువగల అటవస్థువులను అందజేశారని మరియు %చీవీమీ% పరీక్షకు సంబంధించిన మూడు వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ ను అందజేశారని గుర్తుజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు శ్రీ రమేష్ గారి వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకమని అభినందించారు ఈ కార్యక్రమంలో పీడీ కనకయ్య గారు,నారాయణ గారు సుధాకర్ గారు, శంకర్ గారు,ఎల్లయ్యా గారు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# రోయింగ్ క్రీడల్లో కాస్య పథకం సాధించిన అశ్వద్ధామ గౌడ్....

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**



ఆల్ ఇండియా రోయింగ్ క్రీడల్లో దూల్మిట మండల కేంద్రానికి చెందిన నాచగోని అశ్వద్ధామ గౌడ్ కాస్య పథకం సాధించాడు. కేరళ రాష్ట్రంలోని అల్పి పట్టణంలో నిర్వహించిన పదవ ఆల్ ఇండియా ఇంటర్ సాయి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రోయింగ్ ఛాంపియన్షిప్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున 8 మంది జూనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన నాచగోని అశ్వద్ధామ గౌడ్, రోయింగ్ క్రీడల్లో పాల్గొని కాస్య పథకం సాధించాడు. భారతదేశవ్యాప్తంగా రోయింగ్ జూనియర్ క్రీడల్లో పాల్గొంటూ మంచి ప్రతిభ కనబరుస్తూ మెడల్స్ సాధిస్తున్న అశ్వద్ధామ గౌడ్ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# ఈ నెల 18 న బంద్ విజయవంతం చేయాలి......

**మిరుదొడ్డి,మేజర్ న్యూస్.........**

బిసి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 18 న నిర్వహించే బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ విజయవంతం చేయాలని మాజీ ఎంపీటీసీ సుతారి నర్సింలు గురువారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొనసాగించే వరకు బీసీ సంఘాలు ఐక్యతోతో పోరాడాలని పిలుపు నిచ్చారు. రిజర్వేషన్ల పేరిట బీసీ కులాలను ప్రభుత్వం మోసం చేస్తుందని మండి పడ్డారు. చట్టసభల్లో , ఉద్యోగాలలో ,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమాలు,నిరసనలు విరమించేది లేదంటూ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలుముల స్వామి,చందు ,దిలీప్, ఎర్రోళ్ల రాజయ్య,తుమ్మల బాలరాజ, రమేష్, యాదగిరి , లింగం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోషకా ఆహారాలు తిని ఆరోగ్యంగా ఉండండి..

## - జిల్లా కో- ఆర్డినేటర్ వెంకట ప్రసాద్..




**దుబ్బాక మేజర్ న్యూస్:**

పోషకా ఆహారాలు తిని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కో- ఆర్డినేటర్ వెంకట ప్రసాద్ అన్నారు. ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు పరిధిలో పోషణ పోషణ మాసం షెడ్యూల్ లో భాగంగా దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీ పేట వార్డు ఆఫీసులో సెక్టార్ లెవల్ పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు అంగన్వాడీ కేంద్రం గ్రామ సెక్టార్ స్థాయి లో పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నేటి షెడ్యూల్ ప్రకారం పౌష్టిక అనుబంధ ఆహారాల వంటకాల పోటీలు అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు పాలిచ్చే తల్లులతో శిశువులు చిన్నపిల్లల పోషణ పై సలహాల సమావేశం పరిశుభ్రత రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించడంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కూడా అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు. స్థానిక ఉత్పత్తులు పోషకాహార పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్నా గర్భిణీ స్త్రీలకు బాలింత తల్లులకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిరు ధాన్యాల అవసరాన్ని వివరించడంతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు ఐరన్ చాలా ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే గర్భిణీ మొదటి రోజు నుండి బేబీ 2 సంవత్సరాలు నిండే వరకు గల 1000 రోజుల ప్రాముఖ్యత తీసుకోవలసిన జాగ్రత ల గురించి వివరించడం జరిగింది. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకి శ్రీ మాంతాలు పిల్లలకి అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రాం చివరన సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణ పోషణ లోపం ఏ ఊరిలో కనిపించ కుడదని అనే నినాదంతో ప్రోగ్రాం చివరగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట ప్రసాద్ పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్ ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ స్వరూప హెల్త్ సూపర్వైజర్ క్రిస్టియాన ఏఎన్ఎం పుష్ప, మాజీ కో ఆప్షన్ మెంబర్ పెంటమ్మ, వివో లీడర్ నర్సమ్మ, గ్రామ అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి పద్మ విజయలక్ష్మి స్వరూప సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు లబ్దిదారులు గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాల విద్యార్థి వివేక్ మృతిపై విచారం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**



మండలంలోని జిల్లెలగడ్డ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గత పది రోజుల క్రితం విద్యార్థి వివేక్ మృతి చెందడంపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి విచారం వ్యక్తం చేశారు. గురువారం గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయం ప్రాంగణం మొత్తం తిరిగి పరిశీలించారు. విద్యార్థి వివేక్ మృతి గురించి వివరాలను ఆరా తీశారు. పోలీస్ అధికారుల విచారణలో నిజాలు వెలుగులోకి వస్తాయని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. గురుకులం ప్రాంగణం బయట లోపల సిసి కెమెరా పని చెయ్యాలని రాత్రి సమయంలో విధులు నిర్వహించే అధ్యాపకులు పూర్తి శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోజు జరిగిన సంఘటన గూర్చి ఆరా తీశారు. ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే అధ్యాపకులకు తెలపాలని సూచించారు. మంచి క్రమ శిక్షణ అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**తొగుట :**

రైతులు అరుగాలం కష్టించి పండించిన మొక్క జొన్న ధాన్యం కు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని సొసైటీ చైర్మన్ కే హరికృష్ణా రెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ను నిరసిస్తూ మొక్కజొన్న ధాన్యం కొనుగోలుకేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తొగుట లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాపాలన పేరు మీద అధికారం లోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి వరకు యూరియా కొరత మూలంగా రైతుల ఉసురు పోసుకున్నారని, నేడు మొక్కజొన్న రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు. మొక్కజొన్న ధాన్యం కు ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 ఉండగా బహిరంగ మార్కెట్ లో రూ. 1800 వందలకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రెండు రోజుల్లో మొక్క ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుంటే రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కెసిఆర్ హయాంలో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా చూడటం జరిగిందన్నారు.. యాసంగి లో సన్నదాన్యం కు రూ. 500 బోనస్ ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. కెసిఆర్ హయాంలో నిరంతర విధ్యుత్ రాగా, నేడు కరెంట్ కోతలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని వారు కోరారు. కార్యక్రమం లో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, సుతారి రమేష్, వేల్పుల స్వామి, మంగ నర్సింలు, పబ్బతి వెంకట్ రెడ్డి, గొడుగు ఐలయ్య, మాదాసు అరుణ్ కుమార్, ఎల్లం, నందారం నరేందర్ గౌడ్, బోయిని శ్రీనివాస్, తగరం అశోక్, మధుసూదన్ రెడ్డి, ప్రకాష్,బైరారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిపై కేసు..

**న్యాల్కల్, మేజర్ న్యూస్ :**

పోలీస్ అధికారులను అని కూడా చూడకుండా విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు అయింది. ఇందుకు సంబంధించి హద్నూ ర్ ఎస్సై సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన న్యాల్కల్ కు చెందిన మున్నూర్ రాజు, గాండ్ల వినయ్ కుమార్, చుట్టాకుల శ్రీకాంత్ లు బుధవారం అర్ధరాత్రి బీదర్, నిజాంపేట రోడ్డుపై మద్యం తాగి ఉన్నారు. పెట్రోలింగ్ లో పెట్రోలింగ్ అటుగా వెళు న్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ సాయికుమార్, మహేష్ లు మద్యం తాగి అక్కడ ఉన్న ఆ ముగ్గురిని ఇంత అర్ధరాత్రి ఎందుకు వచ్చారు .. ఇక్కడ ఏం చేస్తున్నారు.. ఇంత అర్ధరాత్రి ఏం పని ఇక్కడ.. అని అడగగానే.. మీకెందుకు మేమేమైనా చేస్తాం.. మీరెవరు మాకు అడగడానికి అంటూ ఎదురు తిరిగారు.. దీంతో పోలీసులు తమ సెల్ ఫోన్ లో వీడియో రికార్డ్ చేస్తున్న క్రమంలో సెల్ ఫోన్ లను, చేతిలో లాటిని లాక్కొని పోలీసులపై బూతు మాటలు తిడుతూ నెట్టివేశారు.. ఈ మేరకు పోలీస్ సిబ్బందిపై విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సుజిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా మద్యం తాగి డ్రైవింగ్ చేసినా.. మద్యం తాగి బయట తిరిగినా.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు.



# పుల్కల్ లో శ్రీశ్రీ ఆదిలక్ష్మి ఆశ్రమం వద్ద శివలింగ అభిషేకానికి హాజరైన వివిధ పీఠాధిపతులు





**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన పుల్కల్ లో శ్రీ ఆదిలక్ష్మి ఆశ్రమం వద్ద భూ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో 15 మంది పిఠాధిపతులు హాజరైనారు మొదట శివలింగాభిషేకం నిర్వహించి గురుపాద పూజ కార్యక్రమాన్ని భూ లక్ష్మమ్మ నిర్వహించారు శ్రీ డాక్టర్ సిద్దేశ్వర మహారాజ్ బర్దిపూర్ , ఆశ్రమం కు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చేశారు మహారాజును ఘనంగా ఆలయ నిర్వాహకులు సన్మానించారు అనంతరం వివిధ పీఠాధిపతుల పాదగురువు పూజ నిర్వహించారు దేవగిరి సంగ్రామ్ మహారాజ్ ముంగి గారు వచ్చేసి దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు జరిపించారు వివిధ గ్రామాల భక్తులను ఉద్దేశించి దుద్యాల మహారాజ్ మండలంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని భక్తి శ్రద్ధలు కలిగి ఉండాలని నిజాయితీ కలిగి ఉండాలని అందరూ ఆనందంగా ఉండాలని మంచితనం ఎక్కువ ఏర్పరచుకొని సమాజంలో మంచి నడిగట నడివడి తో ఉండేటట్టు ప్రయత్నాలు చేయాలని మనుషుల మధ్య అపోహలు ఈర్షలు ఉండొద్దు అని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవిదాస్ మహారాజ్, రాజు మహారాజ్, పార్వతీ మాత, చందర్ మహారాజ్ తో పాటు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల భక్తులు ఆలయ నిర్వాహకులు బోయినీ శ్రీశైలం ఆలయ స్థలదాత రాజిరెడ్డి,ఆలయ దాతలు వెల్డింగ్ మానయ్య, జోగిపేట్, చిరంజీవి కిష్టారెడ్డి, బోయిని శ్రీనివాస్, సంగమేశ్వర్ ,మంగలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ పాఠశాల విద్యార్థులకు చెవి ముక్కు గొంతు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ సునీత





**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని జెడ్.పి.హెచ్.ఎస్ రాయికోడ్ మరియు ఎం.పి.పి.ఎస్ రాయికోడ్ పాఠశాలల్లో హైదరాబాద్‌లోని మా ఇఎన్ టీ హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మా ఇఎన్ టీ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు చైర్‌పర్సన్ డాక్టర్ సునీత మరియు డాక్టర్ సాహితి పాల్గొని విద్యార్థులకు చెవి, ముక్కు,గొంతు ఇఎన్ టీ హాస్పిటల్ డాక్టర్ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులలో ఆరోగ్య అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జెడ్.పి.హెచ్.ఎస్ రాయికోడ్ హెడ్‌మాస్టర్ శ్రీ నాగేశ్ , మరియు ఎం.పి.పి.ఎస్ రాయికోడ్ హెడ్‌మాస్టర్ బి.శ్రీనివాస్ , అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మదుపతి, సయ్యద్ ఖైరత్ అలీ, మదుపతి శ్రవణ్ కుమార్, సాంగీత, బి.శోభా రాణి, హల్లి సుకన్య, కె.నత్రాజ్, జి.రాములు, అల్లాపూర్ సునీతా దేవి, అపర్ణ మంగరాజు, నాగరాణి పడిగెల, జి.వినోద, బరోర్ సునంద, కోనప్పగారి ఆనంద్ రావు, మదపాటి కోటేశ్వర్, కె.శివలక్ష్మి, అయ్యం ప్రథిభ, కోతగాడి జ్యోతి పాల్గొన్నారు.

ఎం.పి.పి.ఎస్ సిబ్బంది కర్ణం తులసి, సల్మా, జి.శ్రావణి, బి.శోభా కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు మరియు విద్యార్థుల ప్రోత్సాహానికి ఇలాంటి సత్కార్యక్రమం నిర్వహించిన మా ఇఎన్ టీ హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్, బిజెపికి షాక్..

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో..బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్, బీజేపీ మాజీ సర్పంచులు

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బోడపల్లి, చిన్నచెల్మెడ గ్రామాల తాజా, మాజీ సర్పంచులు బిందు రామక్రిష్ణ, గాడికాన విజయ్ భాస్కర్, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు పెద్దలోడి నరేష్ , తక్కడపల్లి సత్తయ్య, బొడిశెట్టి పల్లి అక్రమ్ , అశోక్ తోపాటు సుమారు 50 మంది నాయకులు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, పైతర సాయికుమార్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీస్ రావు సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరిట ప్రజలకు మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు పర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అందుకు కాంగ్రెస్, బీజేపీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పి బీఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి తాజా, మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, మండల పార్టీ సీనియర్ నాయకులు పెద్దలోడి వెంకటేశం, గడ్డం భాస్కర్, చిన్నచెల్మెడ మొగులయ్య, మాజీ సర్పంచులు శ్రీనివాస్, ప్రభు, నాయకులు లింగంపల్లి అప్సర్, పెద్ద లోడి మొగులయ్య, ఒగ్గు మోహన్, దత్తు , తక్కడపల్లి ఆనంద్, నాయకులు సుల్తాన్, మునిపల్లి నవీన్, ఉప సర్పంచ్ దత్తు గౌడ్ , ఉప సర్పంచ్ రాజు, పెద్దలోడి రాజు, లింగంపల్లి సుధాకర్, అల్లాపురం ఇబ్రహీం, అంజి తదితరులు పాల్గొన్నారు.

# మాటూర్ గ్రామంలో ఈ కే వై సీ సర్వేను పర్యవేక్షించిన ఎంపీడీవో ఎంఎం షరీఫ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మాటూర్ గ్రామంలో గురువారం నాడు ఎన్ ఆర్ ఈ జి ఎస్ వర్కర్స్ కు సంబంధించిన ఈ కే వై సీ సర్వేను పర్యవేక్షించిన స్థానిక మహమ్మద్ మసూద్ షరీఫ్ ఈ కేవైసీ గురించి తెలిపారు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలి జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి తప్పనిసరి కేవైసీ వచ్చి చేసుకోవాలని సూచించారు ఈయొక్క కార్యక్రమంలో ఎపిఓ రమేష్,మరియు పంచాయతీ కార్యదర్శి జావేద్ పాషా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ సీనియర్ మెట్ బేగారి తిపన్న, మరియు ఈ జి స్ వర్కర్స్ బేగారి ప్రవీణ్ , శివకుమార్ చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు

# దేశ సేవకు దారి... గీతంలో ఎన్సిసి కార్యాలయం ప్రారంభం...

## శిక్షణతో సేవ గీతం యూనివర్సిటీలో ఎన్సిసి కొత్త అధ్యాయం...
## గీతం విద్యా ప్రాంగణంలో ఎన్సిసి జెండా ఎగిరింది..
## ఎన్ సి సి కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ డిఎస్ రావు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గీతం యూనివర్సిటీలో అత్యాధునిక సౌకర్యాలతో విశాలంగా ఏర్పాటుచేసిన నేషనల్ క్యాడేట్ కోర్ ఎన్ సీసీ కార్యాలయాన్ని గురువారం గీతం హైదరాబాద్ అదనపు ఉప-కులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు, అంబికా ఫిలిప్ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా డిఎస్ రావు మాట్లాడుతూ.. ఎన్నో అంశాలలో అత్యుత్తమంగా రాణిస్తూ జాతీయ అంతర్జాతీయ క్యాంపులలో పాల్గొని ఇటు గీతం కు అటు సంగారెడ్డి ఎన్ సీసీ బెటాలియన్ కు విద్యార్థులు మంచి పేరు తెస్తున్నారని ఉత్సాహంతో మరింతగా వన్నె తేవాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపే ఎన్సిసి ఆఫీస్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. యువతలో దేశభక్తి క్రమశిక్షణ సేవాభావం పెంపొందించడం ఎన్సిసి లక్ష్యం ఆయన తెలిపారు.ఎన్సిసి కార్యాలయం ప్రారంభంతో మరింత మంది విద్యార్థులు ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని అన్నారు. దేశసేవ భావం కలిగిన యువతను తయారు చేయడమే ఎన్సిసి దేయమని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డి వివి ఎస్ ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సేవలో ప్రమాణం... సెక్రటేరియట్ ప్రారంభంతో నూతన దిశ...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



గీతం విశ్వవిద్యాలయం హైదరాబాదులో ప్రమాణ సచివాలయాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. గీతం లో ప్రత్యేక సాంకేతిక సాహిత్య నిర్వాహనాల మేలు కలయికగా నిర్వహించే మూడు రోజుల పండుగ కు సన్నాకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. శిక్షణ ఉపన్యాసాలు పోటీలతోపాటు రాంప్ వాక్ సింఫోని కన్సర్ట్ బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ కార్నివాల్, పలు యాజమాన్య మెలకువలను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. అని అన్నారు..డి వివి ఎస్ ఆర్ వర్మ

# మరణిస్తూ నలుగురికి ప్రాణదానం ,చేవెళ్ల గ్రామ శ్రీకాంత్.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**



అల్లాదుర్గ్ మండలం, చేవెళ్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ 33, కొండాపూర్ కిమ్స్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. దసరా పండుగకు ఇంటికి వచ్చి అమ్మ నాన్న కుటుంబం స్నేహితులు బంధువర్గంతో కలిసిమెలిసి పండుగ జరుపుకున్నాడు .తిరిగి హైదరాబాదు వెళ్లే క్రమములో క్రమములో ఈనెల 5వ తేదీన శివంపేట వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. బైకు,ఇంకొక బైకు ఢీకొనడం చేత, శ్రీకాంత్ కు తీవ్ర గాయాలైనాయి .చికిత్స కోసం అతడు పనిచేస్తున్న కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స అందించిన వైద్యులు జీవన్ మృతుడు అయినట్లు నిర్ధారించారు. జీవనధాన్ వైద్య బృందము, భార్య సారిక, తండ్రి శివరాజు, తల్లి నాగమణి , కుటుంబ సభ్యులకుఅవయవ దానం అవగాహన కలిపించినారు .గుండే, కిడ్నీలు ,కాలేయము సేకరించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అమర్చినట్లు అధికారి శ్రీ భూషణ్ రాజు తెలిపినారు. గుండె తరలించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సహాయంతో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. 15.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న నేమ్స్ కు, 17 నిమిషాలలో చేర్చారు. శ్రీకాంత్ కు ఐదు సంవత్సరాల పాప కలదు. భార్య సారిక, తల్లిదండ్రులు దుఃఖము లో మునిగిపోయినారు. గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# అటవీ చట్టాల ఉల్లంఘనకు తావు లేదు.

**రామాయంపేట, మేజర్ న్యూస్.**



మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో అటవీ చట్టాల ఉల్లంఘనకు తావులేదని జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి జోజి స్పష్టం చేశారు. గురువారం రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని సందర్శించిన జోజి రెవెన్యూ మరియు ఫారెస్ట్‌తో పాటు సంబంధిత పలు రికార్డులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రామాయంపేట ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఫారెస్ట్ పరిధిలో అక్రమంగా ఇసుక, కలప,వన్య సంపదను తరలించే వారిపై ఎలాంటి సానుభూతి చూపబోమని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయ పొలాల చుట్టూ ఫెన్సింగ్‌కి పవర్ సప్లై ఇవ్వడం వలన అడవి జంతువులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యలు చేపట్టే రైతులు లేదా వ్యక్తులపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.అటవీ ప్రాంతాల్లో ట్రాక్టర్లు, జెసిబీలు, డోజర్లు ఉపయోగించి చెట్ల త్రవ్వకాలు, ఇసుక తవ్వకాలు నిర్వహించే వారిపై వారి వాహనాలను సీజ్ చేసి,కఠిన చర్యలు తీసుకుంటామని రేంజర్ విద్యాసాగర్ స్పష్టం చేశారు.

# యదేచ్చగా ఇసుక మాఫియా అసంఘటిత కార్యక్రమాలు

## మొద్దు నిద్రలో అధికారులు:

**కొల్చారం మేజర్ న్యూస్.**

మెదక్ జిల్లా కొల్చారం మండలం పొతంశెట్టిపల్లి సమీపంలోని మంజీరా నది ప్రవాహ ప్రాంతం నుండి యదేచ్చగా కొనసాగుతున్న ఇసుక మాఫియా గత కొన్ని రోజులుగా సాగుతున్న వైనం ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో ఏం జరుగుతుందో తెలవని వైనం పట్టించుకోని అధికారులు చుట్టుపక్కల అసంఘటిత కార్యక్రమాలు జరుగుతున్నా ఎవరు పట్టించుకోని దుస్థితిలో కొనసాగుతున్న కార్యక్రమాలు అర్ధరాత్రి అయితే చాలు మంజీరా పరివాహక ప్రాంతాల నుండి ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా ఇసుక సురులు బుధవారం అర్ధరాత్రి మంజీరా ప్రాంతం నుండి ఇసుకను తరలిస్తున్న క్రమంలో ఇసుక గుంతలో ట్రాక్టర్ పట్టు పడడంతో ఉదయాన కొల్చారం పోలీసులు అక్కడికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు కానీ పొత్తంశెట్టిపల్లి ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో వివిధ అసంఘటిత కార్యక్రమాలు జరుగుతున్న ఎవరు పట్టించుకోకపోవడం గమనార్ధం వివిధ ప్రాంతాల నుంచి శ్రీ ఏడుపాయల వనదుర్గ గుడికి వచ్చి వెళ్లే భక్తులు ఈ మధ్యన జరుగుతున్న దాడులపై భయానికి గురవుతున్నారు ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో అసలేం జరుగుతుందో తెలుసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యం పుణ్య క్షేత్రమైన ఏడుపాయల దుర్గ భవాని గుడికి వచ్చే భక్తులకు ధైర్యాన్ని ఇచ్చి కాపాడే అధికారులే నిర్లక్ష్యం వహిస్తే భక్తులకు ధైర్యాన్ని ఇచ్చేది ఎవరు పొతంశెట్టిపల్లి ఏడుపాయల ప్రాంతంలో అధికారులు చర్యలు తీసుకోవాలి ఎవరైనా అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడితే వారికి బుద్ధి చెప్పి చట్టపరమైన చర్యలు తీసుకొని ఏడుపాయల దుర్గ భవాని గుడికి వచ్చే భక్తులకు ధైర్యాన్ని చేకూర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు



# అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**మిరుదొడ్డి, మేజర్ న్యూస్**

ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని మండల పరిధిలో గల చెప్యాల గ్రామంలో గురువారం రోజున పోషణ మాసం షెడ్యూల్ లో భాగంగా సెక్టార్ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎలయ్య మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు అంగన్వాడీ కేంద్రం/గ్రామ/సెక్టార్ స్థాయి లో పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. షెడ్యూల్ ప్రకారం జంక్ ఫుడ్ పై అవగాహన సమావేశం,అధిక బరువు - అవగాహన కార్యక్రమం ,అనుబంధ ఆహారం మొదలుపెట్టడం (అన్నప్రాసన) పై అవగాహన కల్పించడంపై




అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు.స్థానిక ఉత్పత్తులు పోషకాహార పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న గర్భిణీ స్త్రీలకు, బాలింత తల్లులకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ చిరుధాన్యాల అవసరాన్ని వివరించడంతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐరన్ చాలా ఉపయోగపడతాయని తెలిపారు. గర్భిణీ మొదటి రోజు నుండి- బేబీ 2 సంవత్సరాలు నిండే వరకు గల 1000 రోజుల ప్రాముఖ్యత, తీసుకోవలిసిన జాగ్రతల గురించి వివరించడం జరిగింది.అనంతరం వైద్యాధికారి సమీన సుల్తానా మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింత తల్లులకు పరిశుభ్రత,ఆరోగ్య సలహాలు ఇస్తూ టీకాలు సరియైన సమయంలో తీసుకోవాలని తెలిపారు.కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకి శ్రీమాంతాలు, మరియు పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ప్రోగ్రాం చివరన సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణబిపోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదు అనే నినాదంతో ప్రోగ్రాం చివరగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ సూపర్వైజర్ నర్సింలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింలు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజు, కిష్టారెడ్డి, ఏఎన్ఎం, గ్రామ అంగన్వాడీ టీచర్లు సుజాత, లక్ష్మి , షాబాన,కర్ణలక్మీ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు బాలమణి ,జ్యోతి,మరియు లబ్దిదారులు,గర్భిణీలు,బాలింతలు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోనే అభ్యర్థుల ఎంపిక

## ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకురాలు జరిత

**అందోల్ మేజర్ న్యూస్:**




జిల్లా స్థాయి కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులకు అధికారాలను కట్టిబెట్టేందుకు ఏఐసీసీ నిర్ణయించిందని, ఏఐసీసీ పరిధిలోని కాంగ్రేస్ ఎన్నికల కమిటీలో డీసీసీ అధ్యక్షులకు కొత్తగా అవకాశం కల్పించనుందని ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకురాలు జరిత అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీచేసేందుకు పార్టీ తరపున డీసీసీ అధ్యక్షుల ఆమోదం అవసరమని అన్నారు. దేశ మంతా కుల గణన జరగాలన్నది కాంగ్రేస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కోరికయని అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం మినహా అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 50కిపైగా డీసీసీ అధ్యక్షుడి పదవి కోసం ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈనెల 18వ తేది వరకు ధరఖాస్తులను స్వీకరించి, సంగారెడ్డిలోనే ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల వారిగా సేకరించిన ధరఖాస్తుల్లో అభ్యర్థులను జిల్లా కేంద్రంలోనే ఇంటర్వ్యూ చేస్తామని, ఇందులో నుంచి ఆరు గురి పేర్లను గుర్తించి ఏఐసీసీకి పంపుతామని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కాంగ్రేస్ నేత రాహుల్ గాంధీలు అధ్యగక్షు%వి% ని ప్రకటిస్తారన్నారు.పార్టీలో మహిళల బాగస్వామ్యం కూడా అవసరమని, 50 సంవత్సరాల లోబడి వయస్సున్న వారికి అవకాశాలు కల్పించేందుకు పార్టీ ఆలోచిస్తుందన్నారు. పీసీసీ పరిశీలకులు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతరావు, పిసీసీ ఉపాధ్యాక్షుడు సంగమేశ్వర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, రాష్ట్ర ఫెడ్కాన్ డైరెక్టర్ జగన్మొహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎం.జగన్మొహన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు, సురేందర్‌గౌడ్, డి.శంకర్, సురేష్, పుల్కల్ మండల నాయకులు ఈశ్వర్‌గౌడ్, శ్రీహరి,రాంచెంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

# క్రీడలపై ఆసక్తిని పెంచుకోండి.

**మానసీక ప్రశాంతతకు క్రీడలు దోహదం...**
**జోగిపేటలోని ముగిసిన క్రికెట్‌టోర్నమెంట్...**
**విజేతలకు బహుమతులు అందజేత...**
**రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి...**

**అందోల్ మేజర్ న్యూస్:**

నేటీ యువత మద్యం మత్తుకు బానిసైలవుతూ...వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, మద్యానికి దూరంగా ఉంటూ...క్రీడల వైపు ఆసక్తిని పెంచుకొవాలని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి సూచించారు. గురువారం జోగిపేటలోని 3వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు జిన్నా విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత మత్తుపదార్థాలకు అకర్షితులవుతూ వారి విలువైన జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. బెట్టిం లు కడుతూ ఆర్థికంగా నష్టపోయి, అత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. యువకుల్లారా దయచేసి చేడు అలవాట్లకు దూరండా ఉండాలని, మీ కుటుంబాలకు దగ్గరవ్వాలన్నారు. చేడు వ్యవసనాలకు దూరంగా ఉండాలంటే క్రీడలపై ఆసక్తిని పెంచుకొవాలని, క్రీడలు ఆడడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. క్రీడలు మానసీక ఉల్లాసానికి, శరీర దారుడ్యానికి దోహదం చే స్తాయన్నారు. అంతేకాకుండా క్రీడలు ఆడడం ద్వారా ఎన్నో ఉద్యోగాల్లోనూ అవకాశాలు లభిస్తాయన్నారు. యువతగా ఉన్నప్పుడే బాధ్యతగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎం.మల్లికార్జున్ గుప్తా, డీబీ. నాగభూషణం, మాజీ ఎంపీపీ రామాగౌడ్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఉదయ్ బాబుమోహన్, మాజీ కో ఆప్షన్ మెంబర్లు అర్పత్, పైసల్, నాయకులు శంకర్, నాగ రత్నం గౌడ్, నాగరాజ్, అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల ప్రధానం:

జోగిపేటలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జిన్నా విజయ్ కుమార్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిని జోగిపేటకు చెందిన కేకే టీమ్, రెండవ స్థానంలో లాగన్ టీంలు విజేతలుగా నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.10 వేలు, రెండవ స్థానంలో నిలిచిన వారికి రూ.5 వేలు నగదు బహుమతితో పాటు మొమెంటోలను ఆయా టీం సభ్యులకు మఠం భిక్షపతి చేతుల మీదుగా అందజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, ఓటమి గెలుపుకు నాందని, క్రీడా స్పూర్తితోనే క్రీడలను ఆడాలని ఆయన సూచించారు. క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించిన విజయ్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

## కాజిపల్లి 181 సర్వే నంబర్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజీపల్లి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 181లో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు కూల్చివేతలు చేశారు.ఈ మేరకు తాసిల్దార్ దేవదాసు ఆదేశాల ప్రకారం పోలీసు రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన బేస్మెంట్ల నిర్మాణాలను జెసిబి తో కూల్చివేతలు చేయించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ యదేచ్ఛగా నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ జరిగిన ఉపేక్షించేది లేదని పోలీసు అధికారులతో కలిసి కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ సిబ్బంది, స్థానికులు, పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ నూతన మండల అధ్యక్షునిగా మౌవురం రామచంద్రం ఏకగ్రీవ ఎన్నిక..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం బీసీ సంక్షేమ జిల్లా గౌరవ అధ్యక్షులుమెట్టు గంగారాం ఆధ్వర్యంలో నిజాంపేట బీసీ సంక్షేమ మండల నూతన అధ్యక్షుని మావురం రామచంద్రం,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి నూతన అధ్యక్షుడిగా ఎంపికైన మావురం రామచంద్రం,బీసీ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. బీసీల సంక్షేమం కోసం యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని కోరడం జరిగిందని రాష్ట్ర రాజకీయాలకు అనుగుణంగా చేపట్టబోయే కార్యక్రమాలకు రామచంద్రం,కు అండగా ఉంటామని తెలిపారు. మేమెంతో మాకంతా అని నినాదంతో ముందుకెళ్లాలన్నారు. నూతన బీసీ మండల అధ్యక్షులు మావురం రామచంద్రం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బీసీ మండల అధ్యక్షుని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని బీసీలందరును ఏకతాటికి తీసుకువచ్చి గ్రామం వారిగా కమిటీలను ఏర్పాటు చేసి బీసీలందరినీ చైతన్యపరిచి రాజకీయపరంగా బీసీలను ఎదిగేలా తనవంతు కృషి చేస్తామన్నారు. అలాగే బీసీ రిజర్వేషన్ కు మద్దతుగా ఈనెల 18న బందుకు మండలంలోని వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా బీసీ సంక్షేమ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు శ్రీశైలం,యూత్ అధ్యక్షులు పోచమ్మలగణేష్, జిల్లా కోశాధికారి దామోదర్, మెదక్ కన్వీనర్ అధ్యక్షులు సిద్ధ రాములు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో మరో అడుగు.



**ఎమ్మెల్యే సహకారంతో నెరవేరిన చిరకాల ఆకాంక్ష,**

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు.**

**రామాయంపేట మేజర్ న్యూస్**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలోని రామాయంపేట తాండ, కోమటిపల్లి గ్రామ శివారులో గల టీఎస్ మోడల్ స్కూల్ వద్ద నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు ప్రత్యేక చొరవతో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంజూరు చేసిన సుమారు ?90 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ .సీసీ రోడ్డుల నిర్మాణ పనులు స్థానిక ప్రజల దీర్ఘకాలపు అభిలాషగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండావాసులు పెద్ద ఎత్తున హాజరై ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడం ద్వారా ప్రాంత అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందని చౌదరి సుప్రభాత్ రావు విలేకరుల సమావేశంలో తెలిపారు..

# ఉచిత మెగా వైద్య శిబిరం

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో టైఫాయిడ్, మలేరియా,డెంగ్యూ,బిపి, షుగర్ మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంజి రెడ్డి మాట్లాడుతూ నందిగామ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ మోహన్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ప్రీతి,కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు ఆంజనేయులు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఋషి కేష్,నాయకులు చందు, ఆంజనేయులు,లింగ స్వామి, మనోహర్,ప్రశాంత్, జ్యోతి, రాజు నాయక్,భూషణం,సిద్ధ రాములు,అంజయ్య, ఏఎన్ఎం గౌరీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

గర్భిణీలు, బాలింతలకు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ టీచర్ ఆసూరి సరళ అన్నారు. గురువారం స్థానిక పూసలగల్లి 9వ అంగన్వాడీ కేంద్రంలో పోషకాల ఆహార వారోత్సవాల సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని ఆమె వారికి సూచించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు, బాలింతలకు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తూప్రాన్: మేజర్ న్యూస్**



మనోరహాబాద్ మండలం పోతారం గ్రామంలో 7వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల నిర్వహించారు, ఈసందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ పోతారం గ్రామంలో 4 నెలల పైబడిన పశువులన్నీటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు పశువులకు టీకాలు108 గాలికుంటు వ్యాధి వైరస్ వలన సోకుతుందనీ, ఈవ్యాధి సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి ,పునరుత్పత్తి శక్తి స్థామార్థ్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈవ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందని,అందువల్ల నాలుగు నెలల వయసు దాటిన దూడలకు,పెద్ద పశువులకు ఏడాదికి రెండు సార్లు అనగా 6 నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగ రైతులు ఇప్పించాలని ఆమె తెలిపారు, మెదక్ జిల్లా పశు వైద్య అధికారి, డాక్టర్ వెంకటయ్య పర్యవేక్షిం చి రైతులకు సూచించారు,ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజిరెడ్డి సిబ్బంది చిరంజీవి గోపాలమిత్ర రామస్వామి పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా పశువులకు గాలి కొట్టు వ్యాధి నివారణకు స్పెషల్ డ్రైవ్

**తూప్రాన్ మేజర్ న్యూస్**

మాసాయిపేట్ మండలం అచ్చంపేట్ గ్రామంలో గురువారం మండల పశు వైద్య డాక్టర్ కావ్య ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా టీకాలు ఇచ్చామని తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ మాసాయిపేట మండలంలోని ఏడవ జాతీయ గాలి కొట్టు నివారణ కార్యక్రమం ఈనెల 15 నుంచి ప్రారంభమై నవంబర్ 14 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా చేపడుతున్న కార్యక్రమానికి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య డాక్టర్ కావ్య తెలిపారు, ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు





# బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలపరిధిలోని నగరం, బచ్చు రాజు పల్లి,జడ్చెరువు తండా, వెంకటాపూర్ (కె)గ్రామాలలో గురువారం బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలదీస్తామన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి మంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పప్పుల కిష్టారెడ్డి, వెంకటస్వామి,మహేష్, సుభాష్ నాయక్, సురేష్, స్వామి,రాంజీ, సీతారాం, అరుణ్ నాయక్, నరేందర్ నాయక్, ఉమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బందుకు సంపూర్ణ మద్దతు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

బీసీ సంఘాల పిలుపు మేరకు ఈనెల 18 న బి సి రిజర్వేషన్ బంద్ కు సీపీఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని సీపీఐ జిల్లా నాయకులు బి సంగమేశ్వర్ గురువారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ లపై వివక్షత చూపుతుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర ప్రభుత్వంపై వివక్షత చూపుతుందని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు 42శాతం రిజ ర్వేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. రిజర్వేషన్ సాధన కోసం బీసీ సంఘాల బం ద్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.



# ప్రతిభకు వేదిక... రాష్ట్రస్థాయి క్రీడా జాతర....

**దూసుకుపో భరతమా ...రాష్ట్ర క్రీడల సందడి...**
**ఆటలతో ఆత్మవిశ్వాసం క్రీడలతో కీర్తి...**
**తరగతి గది నుంచి క్రీడారంగానికి విజయయాత్ర...**
**రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన...**
**క్రీడలతో సమగ్ర అభివృద్ధి లక్ష్యం....**
**రాష్ట్రస్థాయి క్రీడలకు కేంద్రంగా పటాన్ చేరు నిలయం...**
**యువతలో క్రీడాజ్యోతి రగిలించిన ఎస్ జి ఎఫ్ పోటీలు...**
**తరలివచ్చిన 33 జిల్లాల క్రీడాకారులు...**
**ఆకట్టుకున్న మార్చ్ ఫాస్ట్... సాంస్కృతిక కార్యక్రమాలు...**










**పటాన్ చేరు మేజర్ న్యూస్**

69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీలు పటాన్ చేరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం ప్రారంభమయ్యాయి..జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడాజ్యోతిని అంది ంచగా ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కలెక్టర్ ప్రవీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పథకాన్ని ఎగురవేసి క్రీడలను ఘనంగా ప్రారంభి ంచారు.. అనం తరం శాంతి కపోతాలను ఎగు రవేశారు. క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఆయా జిల్లాలకు సంబం ధించిన క్రీడాకారులు నిర్వహించిన మార్చి ఫస్ట్ సాంస్కృతిక కార్యక్ర కమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..

రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్ చేరు వేదిక గా నిర్వహించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. అనంతరం క్రీడల అభివృద్ధిని ఆకాంక్షించే ఎమ్మెల్యే లభించడం పటాన్చెరు ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. 150 కోట్ల జనాభా కలిగిన భారతదేశం, ఒలంపిక్ క్రీడల్లో మాత్రం భారత దేశ విజయాల పట్టిక సంఖ్య లో లాస్ట్ స్థానంలో ఉండడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు..

భారతదేశ విజయాల సంఖ్య పెరగాలంటే విద్యార్థి దశ నుండి చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామాల నుండి యువత ఒలంపిక్ వరకు ఎదగాలి అని ఆయన ఆకాం క్షించారు..గల్లీ నుండి జాతీయస్థాయి వరకు స్పోర్ట్స్ అండ్ క్రీడల్లో భారత దేశ పట్టిక సంఖ్యలో ముందంజలో



ఉండాలి అని ఆయన మరో మారు కొనియాడారు.. విద్యార్థులు ఇకనైనా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను మాట విని ప్రయోజకుడిగా ఎదగాలని ఆయన అభిప్రాయపడ్డారు..జిల్లా కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ.... 69 వ రాష్ట్ర జాతీయ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోట ద్వారా ప్రథమ ప్రాధాన్యత లభిస్తుంది అని అన్నారు. సొంత నిధులు వీక్షించి రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్ చేరు వేదికగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని

ఆమె అభినందించారు..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. 69వ రాష్ట్ర క్రీడలకు సైతం పటాన్చెరు వేదికగా నిలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా రాష్ట్ర జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించడంతో పాటు వారి ప్రతిభను ప్రోచేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడలతో కీర్తి రాష్ట్ర గర్వకారణం, ఆటలతో ఆత్మవిశ్వాసం నైపుణ్యం కలిగిన విద్యార్థులను తయారుచేసి ఒలంపిక్ వరకు తరలించాలని ఆయన వేడుకున్నారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ ప్రదర్శనకు వేదికగా పటాన్చెరువు నిలవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. నియోజ కవర్గంలో ఐదు మండలాల పరిధిలో మినీ స్టేడియాలు నిర్మించి క్రీడాకారులకు భరోసా అందిస్తానని ఈ వేదిక ద్వారా హామీ ఇస్తున్నానని ఆయన తెలిపారు..33 జిల్లాల క్రీడాకారులు పటాన్చెరువు వేదికకు రావడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. తన సొంత ఖర్చులతో అన్ని సదుపాయాలతో ఏ ఒక్క క్రీడాకారుకి ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజేందర్ ,నియోజ కవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.





## రామాయంపేట విష్ణు రెసిడెన్స్ అపార్ట్మెంట్ చేరిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర.



బాసర - శబరిమలై కి 55 మంది అయ్యప్ప స్వాములు పాదయాత్రగా కదిలారు. ఈనెల 12వ తేదీన 55 మంది స్వాములతో వెళుతూ గురువారం రామాయంపేట పట్టణంలోనీ విష్ణు రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో జరిగిన పడిపూజలో అన్న ప్రసాదం స్వాములు పాల్గొన్నారు. గురువారం తిరిగి రామయంపేట నుంచి పాదయాత్ర కొనసాగింది నవంబర్ 25 వ తేదీన ఈ పాదయాత్ర శబరిమల కి చేరుకుంటుంది. మొత్తం 1450 కిలోమీటర్లు రోజుకు సుమారు 40 కిలోమీటర్ల మేర నడుస్తారు. గురుస్వామి బి సునీల్ దత్ నేతృత్వన నాలుగవసారి వీరి యాత్ర కొనసాగింది. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ నేతృత్వన ఈ యాత్ర జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి .

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

. గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చూసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని మూసాపేట లక్ష్మాపూర్ . మాడ్శెట్ పల్లి దానంపల్లి కోలపల్లి గ్రామాలలో నూతన ట్రాన్స్ ఫార్మర్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా విద్యుత్ సరఫరకు అంతరాయం ఏర్పడితే వెంటనే విద్యుత్ శాఖ అధికారులు ఆ సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.. పేదలకు ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు.. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించలేదని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. నారా గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. మురళి పంతులు రాజేందర్ గౌడ్ సుభాష్ గౌడ్ గంగారెడ్డి.. పెరుమాళ్ గౌడ్ కుంట్ల రాములు. ఆకుల శ్రీనివాస్ రోమాల సాయిలు.. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

